


# కౌముది పై మీ ప్రతిస్పందన

ఈ నెలలో ప్రచురించిన సాధారణ బహుమతి కథ కాగలక్రౌర్యం చాలా బాగుంది. రచయిత్రి ఏం చెప్పదలచుకున్నారో చివరి వరకూ తెలియనివ్వకపోవడం గొప్ప టెక్నిక్. కేవలం పిల్లి గురించి ఇంత సేపు ఎందుకు చెబుతున్నారా అనుకున్నాం కానీ చివరలో సంఘటనల్ని మానవ సంబంధాలకు ముడిపెట్టిన విధానం చాలా గొప్పగా వుంది. రచయిత్రి గారికి అభినందనలు. ఇలాంటి కథలు చదివిన తరువాత కూడా వెంటాడుతాయి..

*కాశీనాథుని విశ్వేశ్వర ప్రసాద్ , గుంటూరు*

జూలై నెల కథలు రెండూ మనసుని ఆర్ద్ర పూరితం చేశాయి..తెలుగు కథ ఇంకా చచ్చిపోలేదు. మంచి కథకులు చాలా మంది ఉన్నారని ఈ కథలు ఎలుగెత్తి చాటుతున్నాయి. ఇలాంటి సాహిత్యాన్ని అందిస్తున్న మీకు అభినందనలు

*కె.కె.రంగనాయకి, యు.సి. బర్కిలీ*

శారద గారి ఆకాశానికి గుంజలు ముగింపులో అంత సస్పెన్స్ లేకపోయినా సరళమైన శైలితో చివరంటా చదివించింది. చక్కటి మానవత్వపు విలువలతో నిండిన ఇలాంటి కథలు చదువుతుంటే కథల్లో లాంటి మంచి మనుషులు మనకూ తారసపడితే బావుండును అనిపిస్తుంది..

*గాజుల పద్మినీ కుమారి, బెర్లిన్, జెర్మనీ*

జూలై నెల కవితాకౌముదిలో 'మాట కచేరీ' కవిత మనసుల్ని హత్తుకుంది. ముఖ్యంగా "పెదవి దాటిన మాట మంచు కురిసినట్లు - ఎదుటి వాళ్ళ కష్టాన్ని పంచుకున్నట్టుండాలి" అన్న లైన్లు మమ్మల్ని కట్టిపడేశాయి. రచయిత ఫోటో వెయ్యలేదేమిటి?

*డి.వి.ఎస్.రమానాథ్, వరంగల్లు*

సీరియల్ ఉత్కంఠతతో సాగుతోంది. పాత్రల ప్రవేశం, ఒక్కోపాత్రా కథని ముందుకి నడిపించే విధానం, ప్రతి నెలా మళ్ళీ నెలకోసం ఎదురుచూసేలా చేస్తున్న ముగింపు వాక్యాలూ..రచయిత్రి గారి రచనా నైపుణ్యానికి నిలువుటద్దాలు. సీరియల్ పూర్తవగానే మీరే దాన్ని నవలగా పబ్లిష్ చేస్తే బావుంటుంది. మిస్టరీలు, నేలవిడిచి సాము చేసే ఊహా కల్పితాలూ కాకుండా మన మధ్యలోని పాత్రలతో నవల సాగుతున్న విధానం మమ్మల్ని 30-40 సంవత్సరాల క్రిందటి పత్రికా లోకానికి తీసుకెళ్తోంది.

*తాతా సత్యేంద్రకుమార్, హైదరాబాదు*

కౌముది మెయిల్ రాగానే నేను వెంటనే చదివేది ప్రత్యేక శీర్షికలలోని వ్యాసాలు. ఈ నెల ప్రచురించిన రామ్ సూదిరెడ్డి గారి కథనం, శ్రీను వైట్ల గారి జ్ఞాపకాలు, జయదేవ్ బాబు గారి ఆత్మకథ..అన్నీ చాలా ఆసక్తికరంగా సాగాయి. రామ్ గారి కథ చాలా స్ఫూర్తిదాయకంగా వుంది. ఇటీవలే రెండు హిట్ సినిమాలిచ్చిన శ్రీను వైట్ల గారి జ్ఞాపకాలు ఈ నెలలోనే ప్రచురించడం చాలా సమయోచితంగా ఉంది. అమెరికాలో ఉండి కూడా ..వీళ్ళందరినీ ఎలా కాంటాక్ట్ చేస్తున్నారండీ..!?

*రామవరపు లీలాకృష్ణ, క్వీన్స్, న్యూయార్క్*

స్వాతిలో వచ్చే జయదేవ్ గారి కార్టూన్లకి నేను వీరాభిమానిని. కార్టూన్ల పంచ్ ని చూసి ఆయనెవరో 25-30 సంవత్సరాల యువకుడు అనుకున్నాను. వారి ఫోటో చూడడమే కాక వారి జీవిత విశేషాలు తెలుసుకోవడం చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది.. గుడ్ జాబ్..!

*ఎ.ఎస్.కె.కవిత ,వాణి, శ్రీదేవి , విజయవాడ*

గొల్లపూడి మారుతీరావు గారి వ్యాసానికి అనుబంధంగా ప్రచురించిన కోడి రామకృష్ణగారి వ్యాసం బాగా కట్టుకుంది. ఈ అనుబంధ వ్యాసాలు ప్రతినెలా ప్రచురించండి..ఈ నొస్టాల్జిక్ ఐటమ్సే కలకాలం గుర్తుంటాయి..

*ఎం.వి రమణమూర్తి, డల్లస్, టెక్సాస్*

ప్రతినెలా వస్తున్న జలంధర గారి వ్యాసాలు చాలా విశ్లేషణాత్మకంగా వుంటున్నాయి. రోజుల్లో మేము చదవలేకపోయిన మంచి మంచి నవలల్ని సరైన రీతిలో ప్రెజెంట్ చేస్తున్న విధానం శతథా అభినందనీయం..

*వినుకొండ బాల్త్రిపుర సుందరి, బెర్లిన్, జెర్మనీ*

కొత్తగా ప్రారంభించిన నవ్వులే నవ్వులు కార్టూన్లనిమీరు అలంకరించి అందించిన విధానం బావుంది. ప్రతి శీర్షికనీ తీర్చి దిద్దడంలో మీరు చూపిస్తున్న శ్రద్ధ కి మా జోహార్లు

*పత్తిపాటి శివశంకర్రావు, రాచెస్టర్, కెనడా*

చిట్టెన్ రాజు గారు మళ్ళీ అదరకొట్టేశారు కదా.. జూలై నెల కౌముది కి ఈ ఐటమ్ హైలైట్.. ఎవరినీ నొప్పించకుండా సుతి మెత్తగా పోలీస్ దెబ్బల్లాగా చురకలు అంటించారు.. సాహో..గురూజీ..

*మాగంటి కల్యాణ్, లాస్ ఏంజల్స్*

ఈ నెల వ్యాస కౌముదిలో చాటువుల పరిచయం బావుంది. ఇందులో కొన్ని పద్యాలని అప్పుడప్పుడూ, అక్కడక్కడా విన్నాం కానీ వాటి నేపథ్యాన్ని తెలుసుకోవడం ఇదే మొదటిసారి.. వచ్చే నెలలో రాబోయే పద్యాల కోసం ఎదురుచూస్తుంటాము..

*ఎస్.ఎస్.వి.శారద, బోయిస్, ఐడాహో*

పాఠకులు పాల్గొనే శీర్షికలు చాలా ఆసక్తికరంగా వుంటున్నాయి. మనసుల్లోని సున్నితమైన భావాల్ని వెలికి తెస్తున్న ఇలాంటి ఫీచర్లే మీపత్రికని విలక్షణంగా వుంచుతాయి..కీప్ అప్ ది గుడ్ వర్క్..

*మోచర్ల పూర్ణచంద్ర రావు, సెయింట్‌పాల్, మినిసోటా*

I just read the Vijetha article. Ramasoodhi reddy gari gurinchi. Chala baga vrasaru. Ayana gurinchi cheppina saili chala baga vundhi. Ram garu antha chinna vayasulo ala successful kavadam entho prashamsaneeyam. Especially thana patha rojulani, sontha vooruni marchipokunda akkadi abhivrudhi ki krushi cheyadam anedhi chala goppa vishayam. Vaari story entho mandhiki spoorthihayakamga nilusthundhi anadamlo athishayokthi ledhu.. Variki na abhinandhanalu.

***Regards – Raghunath***

It was like drinking cool water in summer when I read Koumudi.Good articles, Keep it up

***Best regards – Hanumantha G***

Peased to receive "KOUMUDI",July edition.Thank You.
The statistics are showing the increased number of readers and their appreciation.Really you deserve it.Your effort is being seen in every edition.The cover page is fascinating and "Jorumeedunnaave Thummedaa" song from 'Sivaranjani' flashed in my memory. Ektara in the hands of old man may be the cause.
In Poetry Section, 'Maata Katcheri' is very good. Mr.Nagendra Rao should have used some other word for "Praana Bomma" (It is my personal opinion). Mr.Sridhr Rao's "Rasa Rekhalu" reminded me of Devulapalli. My best wishes to them.
Last but least, now a days you are mixing salt and pepper in your Editorial. A Chinese Philosopher quotes, " River appers still, but un-known whirl pools are hidden in it's womb".

***With Best Regards, P.S.Narayana.***